(కథా కాలం గౌతమ బుద్ధుని జననానికి నూరు సంవత్సరాలు ముందు. ఆధారం :- గృహ్య సూత్రాలు; ఎన్‌సైక్లోపీడియా —ఫిలాసఫీ అండ్ రెలిజియన్‌లో 284వ పుట; ఆంధ్రుల చరిత్ర సంస్కృతిలో నూరు నించి నూట పది పేజీలు)

—లల్లాదేవి

అది యమునా తీర సుందర దేశం. యమునా తరంగిణి జలజలా జాలు వారుతోంది. వింధ్యను దాటి వచ్చిన ఈశాన్య పవనాలు శరీరాన్ని మాతృ స్పర్శలా తాకి లాలిస్తున్నాయి.

యమునా తరంగిణీ తీర ప్రాంతంలోని సైకతస్థలిమీద సుఖాసన ఆసీనుడయినవాడు ఆర్య ముని. ముఖం విజ్ఞాన కాంతులవల్ల, తేజస్సువల్ల సూర్యునివలె కన్పిస్తోంది. ఆత్మసంయమనం వల్ల మనోనిగ్రహమూ, దాని నించి అపార వారాసి అంతటి ప్రశాంతతా సాధించినవాడు అతడు కావటంవల్లనించి కన్నులు జోడెత్తిన చంపకమాలలవలె ఉన్నాయి.

# నియోగిని

## లల్లాదేవి

అతడి పేరు ఆపస్తంబుడు. అచ్చమయిన ఆంధ్ర సంస్కృతి మూర్తీభవించిన మహనీయుడతడు. వత్సదేశాధీశుడయిన యౌగంధరి రాజు ఆతిథ్యాన్ని స్వీకరించేందుకు బహుదూరం పయనించి నిర్జనారణ్యాల నించి జనావాసాలకు తరలివచ్చినాడు. మానస సరోవరమనగా హిమసానువులే అయినట్టు యమునా తరంగిణి అనగా వత్సదేశమే!

రాచనగరులో కాలు పెట్టేందుకు ముందుగా రవంత విశ్రాంతి కోసం నదీ తీరాన ఆగిపోయినాడు. ఆంధ్రుల ఆదర్శ పురుషుడయిన ఆ మహామేధావి మనసు చింతనెగడులా మండుతోంది. ఆలోచనలు నిప్పుల వలె రగిలి బుగులుతున్నాయి.

ఈ ఆంధ్ర జాతి భవితవ్యం ఏమి కానున్నది అన్నదే వారి పరితాపానికి కారణం. వత్స సాళ్వ కరూశ దేశాలనిండా వసుచుకుపోయిన ఆంధ్రులలో ఆర్యులున్నారు, అనార్యులున్నారు. బ్రాహ్మణ క్షత్రియులున్నారు. నాగ యక్ష పుండ్ర పుళింద జాతులవారున్నారు. వీరి మధ్య వర్ణ సంకరమే కాదు వైదిక ధర్మహాని కూడ జరుగుతోంది.

'ధర్మమేకదా ఆంధ్రజాతి! రక్ష! అది భ్రష్టమయినప్పుడు ఇంకేమున్నది అంతకు మించిన శిక్ష!' అని ఆలోచించారాయన. ఎలా అయినా ఈ దుస్థితి నించి జాతిని విముక్తం చెయ్యాలన్నది దీక్ష!

మరొక్కమారు దీర్ఘంగా ఊర్పు విడిచి పశ్చిమాకాశం వంక చూచాడా ముని. లోకబాంధవుడు కనుమరుగై పోతున్నాడు.

ఆర్య అనార్యుల మధ్య అహోరాత్రాల వలె దివారాత్రాల మధ్య సంధ్యాసమయం వరుచుకొంటోంది.

వైదిక విధి నిర్వహించుకునేందుకు వేళ అయింది. కమండలంలో యమునా నదీ జీవజలధారలను సమాయత్తం చేసుకుని ప్రాణాయామం ప్రారంభించినాడు ముని.

కనులు విప్పి చూచేవేళకు ముని మాపు కూడ అయింది.

తూరుపు దిక్కున తిమిరం రాసులు పోస్తోంది.

ఆ తిమిరమే రాసి పోసినట్లుగా ఆపస్తంబుని ఎదురుగా ఒక స్త్రీ మూర్తి ప్రత్యక్షమయింది

ఆమె శరీరం మేఘవర్ణంలోనూ, కనులు కెందామరల్లానూ ఉజ్వలంగా ఉన్నాయి. అనాచ్ఛాదితమయిన వక్షస్సు హిమసానువులలోని ఉత్తుంగ గిరి శృంగాలను పోలిక తెచ్చుకొంటోంది. ఇనుప ముద్దల్లాంటి పిక్కలతో, ఉక్కు ముక్కల్లాంటి తొడ కండరాలతో పిటపిటలాడుతోందామె. మౌని వంక కనులు మరింత విశాలం చేసి చూస్తోంది.





'ఎవరమ్మా నీవు' ఎంతో ప్రశాంత స్వరాన ప్రశ్నించాడు ముని.

'ఆర్యా! నేను ఆంధ్రగణం దాననే! అనార్య వనితను. నాది నాగజాతి. నా తండ్రి పేరు పుళిందుడు. నా భర్త పేరు కాశీయుడు. నన్ను శాల్మలి అంటారు.

'మునిమాపున మీరు కన్పించారు కదా! మా ఆతిథ్యం స్వీకరించేందుకు అర్థించాలని నిలిచి ఉన్నాను. మా గృహాన్ని పావనం చేయండి' అన్నదామె.

మాటల పొందిక ఆధారంగా ఆంధ్ర యువతి విద్యాధికురాలే అని గ్రహించాడు మౌని. ఎంతగానో సంతోషించాడు. స్త్రీలు విద్యావతులైనప్పుడేకదా జాతి పురోగమిస్తుంది అని స్మరించాడు.

'నన్ను పిలిచి ఆతిథ్యమివ్వాలని నీకెందుకు అనిపించింది?' అని అడిగాడు.

'మౌనీ! యౌగంధరి రాజు పాలనలో ఆంధ్రులంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లుతున్నారు. కాని మా కుటుంబంలో సుఖ సంతోషాలు కరువు అయినాయి. వైదిక ధర్మానుయాయులయిన ఆర్యులు, మా వంటి అనార్యుల మధ్య పొరపొచ్చాలు పొడమాపినా రాజు అనుసరించే సామాజిక న్యాయం ఆధారంగా అవి రూపుమాసే దశకు వచ్చినాయి.కాని మా కుటుంబంలో పొరపొచ్చాలు పొడచూపుతూనే ఉన్నాయి. మీరు అన్నీ తెలిసిన జ్ఞానమూర్తులవలె కన్పించారు. మీ వల్ల నాకు న్యాయం జరుగుతుందని ఆశించాను.


ఆ స్వార్థంతోనే మిమ్మలను అతిథిగా ఆహ్వానిస్తున్నాను. అభ్యంతరం లేకపోతే మీ పవిత్ర పాదపద్మాలతో నివ్వచ్చరంగా ఉన్న మా పేద గృహాన్ని పావనం చేయండి' అన్నదామె అర్థింపుగా.

సహజ కరుణార్ద్ర హృదయుడవటం నించి ఆ మాటలు ఆపస్తంబుని మనసు కరిగించినాయి. పద్మాసనంపట్టు సడలించాడు. లేచి నిలిచి 'పద శాల్మలీ! నా వల్ల నీకు మేలు కలుగుతుందనుకుంటే అంతకన్నా ఆశించదగినదేమున్నది' అన్నాడాయన.

శాల్మలి చందమామను చూచిన కలువలా వికసించిన ముఖంతో ముందు నడవసాగింది. వరదలో చిక్కిన కృష్ణసర్పం వెలికి వచ్చినట్లు యమునాతీర సైకతాల మీద నడుస్తోంది ఆమె. ఆ వెనుక ఔత్తరాహులూ అప్పుడప్పుడే దక్షిణాపథాలకు వలస వెళ్ళుతున్న దాక్షిణాత్యులూ అయిన ఆంధ్రగణాలకు ఆదర్శ పురుషుడయిన ఆపస్తంబుడు నడవసాగాడు.

కృష్ణసర్పాన్ని వెన్నాడుతున్న తెల్ల త్రాచును తలపిస్తూ అలా సాగుతున్న వారి పయనం ఒక ఇంటి ముందాగింది.

"మహర్షీ! ఇదే మా నివాసం దయ చేయండి" అన్నదామె. ఉత్తరాది ఆంధ్రగణాలలో వాస్తు శిల్పుల గడసరితనానికి విజయకేతనంలా ఉన్న ఆ యింటిని చూచి అచ్చెరువు పడిపోయినాడు మౌని.



అది రెండంతరాల మిద్దె యిలు. సువిశాలమైదానం మధ్యలో నిర్మించిన భవంతి చుట్టూ ఎత్తయిన మూడు ప్రాకారాలునాయి. ఇంటికి నాలుగు దిక్కులా ప్రాకారాల అంతర్భాగాన ఫలవృక్షాలు. పూలమొక్కలూ ఉన్నాయి. వసారాలో రాతితో నిర్మించిన స్తంభాలున్నాయి. వాటిమీద చెక్కడపు పని అచ్చెరువు కలిగిస్తోంది.

లోపల గదులమధ్య పంచపాళీలున్నాయి. గృహ అంతర్భాగంలో మట్టి పాత్రలు పారవేసేందుకు అగర్తలున్నాయి. ఇంటిలోని నీరు వెలుపలకు వెళ్ళే ప్రత్యేకమయిన ఏర్పాట్లున్నాయి.

ఇంటి వెలుపల ఒక ప్రక్క అశ్వశాలలు మరొకవంక గోశాలలు వెనుక ప్రక్క ధాన్యపుకొట్లు.

గ్రంథ పఠనానికి, పూజకు, పాకశాకాలకు, శయ్యకు, ఉయ్యాలకు వేరే వేరే గదులున్నాయి. సర్వసౌఖ్యాలు, భోగాలు యింటిలో రాసిపోసినట్లున్నాయి. మౌని పఠన మందిరంలోకి తీసుకువెళ్ళింది శాల్మలి. అనేక తాళ, భూర్జపత్రాలు కట్టలుగా పడిఉన్నాయి. మను, వాజసనేయ, ఉద్దాలక, బోధాయన వంటి ప్రముఖ మేధావుల చిత్రాలు గోడలకు వ్రేలాడుతున్నాయి.

సంస్కారపూర్ణమయిన శైలిలో మరొక ప్రపంచంలా ఉన్నదా పఠనశాల. దానిలో పులి చర్మం పరచి ఉండగా దాని మీద ఆసీనుడయినాడు ముని. శాల్మలివంక అబ్బురంగా చూచాడు.

అంత అద్భుతం కలిగిన కారణం ఆ సంపదలు చూచినందువల్ల కలిగినదికాదు. అంతటి సంపన్నురాలు పేదరాలినని చెప్పుకోవటం ఆపస్తంబుని ఆశ్చర్యానికి కారణమయింది.

'శాల్మలీ! నీవు చాలా గడసరిదానిలా ఉన్నావు సుమా! నాతో పేదరాలినని ఎందుకు చెప్పావు. నీవు పేదరాలివి అయితే యమునా తీరాన ఉన్న ఈ వత్స దేశంలో రాజు తప్ప ఇంత సంపన్నులెవరు?' అని నవ్వుతూ ప్రశ్నించాడు ముని.

శాల్మలి మౌని పాదాలకు సాగిలి మ్రొక్కింది.

'అతిథీ! జ్ఞాన సంపన్నులయిన మీ వంటివారు గ్రహించలేనిది ఏమున్నది? ధన సంపన్నత ఒక్కటే నన్ను సంపన్నురాలిని చేయగలదా! నేను వివాహితను. బిడ్డలు లేనిదానను.

"నా భర్త వైదికమతామయాయి. ధర్మనిష్ఠాగరిష్ఠుడు. ఈశ్వరార్చనకళాకోవిదుడు. వారు నన్నెంతో ఆదరభావంతో స్వీకరించినారు. కాని కడుపు పండి నేను తల్లిని కాలేకపోయినాను. గణతంత్రాలు పోయి ఈ రాచరికపు వ్యవస్థలు వచ్చాక వారసత్వమనే ఒక వ్యసనం కుటుంబాలలో పెరిగిపోయిందికదా! అటువంటి వ్యసనమే నా భర్తకూ ఉంది.

ఒక వారసుడున్నప్పుడే కదా ఈ సంపదలు అన్నీ అర్థవంతమవుతాయి. వారసుడులేక అర్థవిహీనమయిన ఈ సంపదలు మమ్ములను సంపన్నులను చేయలేవు కదా!

మనువు పత్త సంతానాలను అంగీకరించినారు. కాని నా మనసెందుకో విధి నిషేధాలకు అతీతమయిన బాధకు గురి అవుతోంది. కడుపున పుట్టిన సంతానంతో సాటిరాగలది మరొక ఆనందం ఉన్నదా! వాపీ కూప తటాకాలు ఎన్ని త్రవ్వించినా కడుపు పండిన తృప్తి కలుగ గలదా?" అని ప్రశ్నించిందామె వ్యధార్తమయిన స్వరంతో.

ఆ మాటలకు మౌని మనసు వెన్నలా కరిగిపోయింది.

"మీరు గ్రంథాలను పరిశీలిస్తూ వుండండి. నేను నా భర్తకు మీ రాక గురించి తెలియజేస్తాను" అని చెప్పేసి శలవు తీసుకుని గృహ అంతర్భాగానికి వెళ్ళిపోయిందామె. మౌని గ్రంథాల పరిశీలన ప్రారంభించినాడు.

మను ధర్మశాస్త్రము, పరాశర స్మృతి, వాజసనీయ సంహిత వంటి అద్భుత గ్రంథాలెన్నో ఉన్నాయి. వాటివల్ల ఆ యింటి యజమాని గొప్ప పండితుడయి వుంటాడని ఊహించి వారి రాకకోసం ఎదురు చూడసాగాడు.

కాస్సేపు అయాక పాంకోళ్ళ చప్పుడు వినిపించింది.



రాచకొండ విశ్వనాథ శాస్త్రిగారి కొత్తరచనలు

మూడుకథల బంగారం ...15.00
రావిశాస్త్రీయం ...15.00
ఓ మంచివాడికథ ...6.00

వారివే మరికొన్ని ఇతర రచనలు

ఋక్కులు ...10.00
గోవులొస్తున్నాయి జాగ్రత్త ...10.00
అల్పజీవి ...10.00
కలకంఠి ...6.00
ఆరుసారాకథలు ...5.00
సొమ్ములు పోనాయండి ...6.00
రాజు-మహిషి ...10.00
రత్తాలు-రాంబాబు ...33.00
1,2,3,4-భాగములు.

పుస్తకం ధర M.O చేసిన పోస్టేజీ ఖర్చుకు V.P.P పెడతాం—
ప్రతులకు
అరుణా పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్
విజయవాడ-2


తల ఎత్తి వాకిలి వంక చూచాడు మౌని.

ఒక ఆజానుబాహువు అయిన వ్యక్తి వాకిలి దగ్గర పాదరక్షలు విసర్జించి లోపల కాలు పెట్టి అభివాదం చేసాడు. అతడెంత గానో రూపవంతుడు. కర్మిష్టి అయి నందువల్ల పంచశిఖలున్నాయి.

శరీరమంతా రాగి వర్ణంతో మెరిసి పోతోంది. ముఖం జ్ఞాన తేజస్సువల్ల ఉజ్వలంగా ఉంది. విశాల నేత్రాలు తర కాయితంగా ఉన్నాయి.

"అతిథీ! ఈనాడు నా గృహం పావన మయింది. మీరెవరో తెలియవచ్చునా?" అని ప్రశ్నిస్తూ అల్లంత దూరంలో ఆసీనుడయినాడు. శాల్మలి భర్త అయిన కాశియుడు.

"సోదరా! నీవలె నేను కూడా ఆర్యు డనే! ఆంధ్ర గణం వాడనే! ఇప్పుడిప్పుడే దక్షిణాదికి వలసలు ప్రారంభించిన ఆంధ్ర గణాలు ఏ స్థితిలో ఉన్నాయో తెలుసుకునేందుకు దక్షిణాపథం వెళ్ళాను. నా పేరు ఆపస్తంబుడు. కళింగ భూములనూ, కృష్ణాగౌతమీ తీరాలనూ తనివితీర చూచాను. మీ వత్సదేశపు రాజయిన యౌగంధరి మహారాజు నాకు ఆతిధ్య మివ్వదలచినారంట. పిలుపు యివ్వగా తరలి వచ్చాను. నేడో రేపో రాజు దర్శనం చెయ్యాలి" అని బదులు చెప్పినాడు ఆపస్తంబుడు.

కాశియుడు విభ్రాంతుడయినాడు.

'ఆంధ్రుల ఆశాకిరణమయిన ఆపస్తంబుడా ఇతడు? శాల్మలి జ్ఞాని అయిన ఒక అతిథిని పిలుచుకు వచ్చానని చెప్పిందే కాని ఇంతటి మహాపురుషుని వెంట పెట్టుకొచ్చానని చెప్పలేదు ఎందుకని? బహుశా ఆమెకీ విషయం తెలియదా!' అని ఆలోచించాడు కాశియుడు.

వెంటనే లేచి ముని పాదాలకు మ్రొక్కాడు.

"మహర్షీ! ఆంధ్ర గణాలకు మీరు ఆదర్శ పురుషులే కాదు ఆశాకిరణం కూడా. కాలం కలిసి వచ్చి ఆర్యులు అనార్యులు వర్గ వైషమ్యాలను మరచి ఈ నాటికి (క్రీస్తుపూర్వం 6-7 శతాబ్దాలమధ్య కాలం) కొన్ని గణాలుగా ఏర్పడినారు. వాటిలో మన ఆంధ్రగణం కూడ ఒకటిగా నిలిచింది కదా! హర్షదాయకమయిన ఈ పరిణామం వల్లనే ఆర్య గ్రంథాలలో అనార్యుల ప్రస్తావన వస్తోంది. తమ వంటి మేధావులు, గ్రంథకర్తలు అనార్య సంప్రదాయాలను గౌరవిస్తున్నారు.

నేను ఆర్య కుటుంబాలనించి వచ్చాను. వైదిక మత సంప్రదాయాలు నాకు అత్యంత ప్రీతిపాత్రమయినవి. నా భార్య ఆంధ్ర అనార్య కుటుంబాల వనిత అయినప్పటికీ మా మధ్య ఎంతో సయోధ్య!

పుత్ర సంతానం లేదన్న కొరత ఒక్కటే మాకు మిగిలింది. మనువు మొదలయినవారు "నియోగ" పద్ధతిని అంగీకరించినారుకదా!

"పుత్ర సంతతి లేనివారు తమ భార్యను అతిధులకుశయ్యాసుఖాన్ని అందించిపుత్రవతులు అయ్యే అవకాశాన్ని అందించుతున్నారు. ఈనాడు మీ వంటి మునులు మా యింటికి రావడం నించి మాకు పండుగే అయింది. ఇక్కడ మీకు ఎటువంటి అసౌకర్యం కలుగలేదు కదా!" అని ప్రశ్నించాడు కాశియుడు.

అతడి మాటలు విన్న తరువాత ఆపస్తంబ మహర్షి కొంతసేపు మౌనాన్ని వహించారు. ముఖంలో ఉన్న ప్రశాంతత వెనుక పెనుతుఫానులు చెలరేగినాయి. నిర్మల జ్యోతుల వలె వెలుగొందు కనుల వెనుక అపారమయిన ఆలోచనా వారాసిలో ఉత్తుంగ తరంగాలు కల్లోలితమవుతున్నాయి. రవంతసేపు అయ్యాక పెదవి విప్పినారాయన.

"సోదరా! కాశీయా! కుటుంబవ్యవస్థ అవిచ్ఛిన్నంగా కొనసాగాలన్న ఆంధ్రుల అభిలాష గర్వించ దగినదే! "నియోగ" పద్ధతిలో భార్యలను పరపురుషుల యందు సంతాన ప్రాప్తికై 'నియోగిని' లను కావించటం స్త్రీని అవమానించటమే కదా!

ఈ ఆచారాన్ని మనువు అంగీకరించినాడని మనం ఆచరించాలా? మన స్త్రీలను గౌరవించుకొనటం మన కర్తవ్యం కాదా! సామాజిక న్యాయాన్ని చేకూర్చేందుకూ కుటుంబ వ్యవస్థను పటిష్టం చేసేందుకూ కంకణధారి అయిన ఈ వత్సదేశపు రాజు యౌగంధరితో నేను యీ విషయమై చర్చించ దలిచాను" అన్నాడు ఆపస్తంబుడు.

## ఎండపొడ

సరిగా ఒంటిగంటకి గది గోడమీద
సూర్యుని గాయం తెరుచుకొంటుంది.

వెలుగుకీ, జీవాలకీ
వ్యతిరేకి ఇతను.
వెలుతురు లాంటి నవ్వో
నవ్వులాంటి వెలుతురో
ఎన్నడో గాయపరిచిం దితన్ని.
నవ్వునీ వెలుతురినీ
నెట్టేసి బయటకు
చీకట్లను సాకుతూ
దాగున్నాడు గదిలో.

ఐనా, ఒంటిగంటకి గది గోడమీద
సూర్యుని గాయం తెరుచుకుంటుంది.
మూలమూలలు కెలికి
దూలాల్నీ, జ్ఞాపకాల
సాలెగూళ్ళనీ
బైలు చేస్తుంది.
తేలే మబ్బుల నీడలతో
జారే పిట్టల చారలతో
ప్రియురాలి నేత్రంలా
బాధిస్తుంది గాయం.

కాస్సేపటికి
గాయం మూసుకుని
తీయటి చీకటి విస్తరిస్తుంది.
చీకటి మృగాన్ని బలంగా
మేపుతున్నా డితను.
తలుపు తెరచి ఒకరోజు
సూర్యుని పింగాణీ పాత్రల మీదికి
తోలుతాడు దీన్ని.

—ఇస్మాయిల్

ఆ మాటకు కాశీయుడు ఎటువంటి భావాన్నీ ప్రదర్శించలేదు.

"నాయనా! వంశోన్నతికి బీజక్షేత్రాలు రెండూ సమానమయిన ప్రాతిపదిక కలిగినవే కదా! అయినంత మాత్రాన స్త్రీల ఆత్మలతో, మనసులతో, శరీరాలతో ఆడుకోవటం మంచిది కాదని నా కనిపిస్తోంది.

అవసరమయితే ఈ విషయంలో మనువు నిర్దేశించిన ధర్మాన్ని మనం సవరించుకుని సూత్రబద్ధం చేసుకోవచ్చును కదా!" అన్నాడు ముని మళ్ళా! ఆ మాటలు విన్న తరువాత వాకిలి అవతల విడిచిన పావుకోళ్ళ వంక చూచుకుంటూ లేచి నిలిచాడు కాశీయుడు.

"మౌనీ! చర్చలకు చాలినంత పాండిత్యం నాకింకా లభించలేదు. నన్ను క్షమించండి. మీకు స్నానపానాలకు ఏర్పాట్లు చూడాలి కదా! మరి నేను వస్తాను" అంటూ హడావిడిగా వెలుపలకు వచ్చేశాడు. మౌని మళ్ళా లోపలకు పిలుస్తాడన్న అనుమానంతో పావుకోళ్ళను తగిలించుకుని టకటక లాడించుకుంటూ వెళ్ళిపోయినాడు.

కాలం మారుతుంది. మనుషుల తరాలు అంతరాలు మారుతాయి. ఆశలు ఆశయాలు మారుతాయి. వాటిని అనుసరించి జీవన సూత్రాలను మార్చుకోవాలి. అలా మార్చుకోనటం ప్రాచీనులను వెక్కిరించటంకోసం కాదు. మన ఆశలకు, అవసరాలకు అనుగుణంగా జీవించటం కోసం.

ఈ విషయాన్ని అంగీకరించేందుకు కాశీయుడు సిద్ధంగా లేదు. అందుకే అలా వెళ్ళిపోయినాడు అని భావించి చిన్నగా నవ్వుకున్నాడు మౌని.

రవంతసేపు అయాక వారికి పిలుపు వచ్చింది.

స్నానం చేయబోతే గోర్జుంగి నీరు, కస్తూరి కలిపి పరిమళాలను వెదజల్లే నలుగు పిండి సిద్ధంగా ఉన్నాయి. భోజనం చేసేందుకు కూర్చుంటే ఎండుద్రాక్ష, ఖర్జూరపళ్ళు, తేనెలతో పాటుగా గోరువెచ్చని గోక్షీరం కూడ కన్పించింది.

ఇదంతా చూచినప్పుడే అనుమానించాడు. శయ్యామందిరానికి వస్తే సుగంధ ధూమాలూ, సురభిళ పరిమళాలూ తారసపడినాయి. మెత్తని శయ్యమీద మెత్త మెత్తని తలదిండ్లు అమర్చి ఉన్నాయి. మౌని మనసారా నవ్వుకుని కటిక నేలపై దర్భశయ్యను పరచుకుని పడుకున్నారు. వారి మనసు తల్లడమై పోతోంది.

కుటుంబ వ్యవస్థ పటిష్ఠంగా ఉన్నప్పుడే సమాజం శక్తిసంపన్నమవుతుంది. కుటుంబాలు వ్యర్థ ఆచారాలవల్ల ఛిన్నాభిన్నమయితే సమాజం కుంటిదేకాదు గుడ్డిది కూడా అవుతుంది.

ఆంధ్రులకి దుర్గతి సంప్రాప్తం కారాదన్నదే వారి ఆరాటం. ఆలోచనా తరంగాలపై తేలిపోతున్నాడు మౌని. ఎంతసేపు జరిగిపోయిందో! అడుగుల చప్పుడు విని రవంత కన్ను విప్పి చూచాడు. ఆయన భృకుటి ముడిపడింది. కనులు విశాలమయినాయి.

పసుపుపచ్చని కంచుకం తొడిగి రక్తవర్ణం చీర ధరించి, కొప్పు సవరించి భారంగా అడుగులు వేస్తూ వచ్చింది శాల్మలి.

మౌని పాదాలను తాకి నమస్కరించిందామె. స్పృశించిన పాదాలను విడిచిపెట్టకుండా ఒడిలోకి తీసుకుని ఉపచారం చెయ్యసాగింది.

'శాల్మలీ! ఎందుకు నీకీ ప్రయాస. నీవు కూడ భర్తను సమర్థించుకో వచ్చినావా! మౌనులు కోరుకునేది ఏకాంతమే కాని కాంతలను కాదుకదా!" అన్నాడు ఆపస్తంబుడు. శాల్మలి చివ్వున తలఎత్తి చూచింది.

సువ్వున వాడిచూపులను అతని ఎదపై గ్రుచ్చింది.

"మౌనీ! నేను వివాహితను. మనుధర్మాన్ని అనుసరించి భర్తకు అధీనురాలను. వారి అభిప్రాయాలను నేను గౌరవిస్తాను. వారి అభిలాషను గుర్తించి నా అంతరంగంలో ముద్రించుకుంటాను. వ్యక్తిగత అభిప్రాయాలు వేరుకావచ్చు. వారి ఆదేశానుసారమే 'నియోగిని' గా వచ్చాను. ఈ రాత్రికి వ్యాఘ్రాననాన్ని వదలిపెట్టండి. శయ్యపై మీ భాగస్వామిని అయేందుకే వచ్చాను" అన్నదామె మంద్రస్వరాన.

ఆపస్తంబుని హృదయం కోతపడింది.

"శాల్మలీ! నీవు స్త్రీ హృదయాన్ని చంపుకుని నా దగ్గరకు వచ్చావు. సంతతి లేని వారయినప్పటికీ 'నియోగ' పద్ధతిని ఆచరించటం, మనువు చెప్పినప్పటికీ శయ్యపై మరొక పురుషునితో రమించ

టం నా కెందుకో బాధాకరమనిపిస్తోంది. హృదయగతమయిన ధర్మాన్ని గొంతు నులిమి కేవలం సంతాన ప్రాప్తి కోసం ఇలా చెయ్యటం ఆత్మహత్యా సదృశమని పిస్తోంది. ఆచారాలనేవి ఆత్మలను చంపు కునేవిగా ఉండరాదు. ఈ ఉపేక్షాభావాన్ని నీవు గొప్ప మనసుతో క్షమించాలి సుమా!" అన్నాడు ఆపస్తంబుడు. తన పాదాలమీదినించి ఆమె చేతులను వారిం చాడు. శాల్మలి అంతరంగమంతా సంతో షమే నిండిపోయింది.

దంభాచారులు ఛాందసులు అయినవారి వల్ల సమాజం ఒక్కొక్కప్పుడు వక్ర గతిన పయనిస్తుంది. ఆచారాలనేవి ఆత్మిక మైన ఆనందాన్ని ఉద్దీపింప చేసేవిగా ఉండాలి కాని ఆత్మవంచనకు తావిచ్చేవిగా ఉండరాదు. ఆడదాని అంతర్యాన్ని త్రొక్కి పట్టేవి కారాదు.

"అటువంటి ఆత్మవంచనకు తావిచ్చే ఆచారాలు ప్రబలినప్పుడు దానిని ఎదిరిం చేందుకు ధైర్యం కావాలి. పదుగురు నడి చిందే బాట అని భావించే సామాన్యులు ఎదిరించలేరు. వ్యక్తిగతమయిన చిక్కు లను కొని తెచ్చుకోలేరు.

సంస్కార పూర్ణమయిన హృదయం కలిగినవారు, చేవ కలిగినవారు ఎదిరిస్తారు. వారి ప్రయత్నాలు ఫలిస్తే సమాజం మళ్ళీ మంచిదారికి మళ్ళుతుంది. అటువంటి ధైర్యశాలురు ఎప్పుడోకాని ఉదయించరు.

ఆపస్తంబుడు అటువంటి వ్యక్తి. శక్తి సంపన్నుడు.

కాశ్యుడు ఛాందసుడు. అతని ప్రేర ణతో అతిధులకు 'నియోగిని' అయింది తాను. అది చాల అశాంతిని కలిగించినా భర్త సంతోషం కోసం మనోగతాన్ని చంపుకుంది.

ధైర్యశాలి అయిన ఆపస్తంబుడు ఈ ఆచారాన్ని ఖండించి మాట్లాడడంతో ఆమెకు చాల ఆనందం కలిగింది.

కాని భర్తను ఎదిరించటం అతని ఆలో చనలకు వ్యతిరేకమయిన మార్గంలో విశ్వా సాలను పెంచుకోవటం మంచిది కాదు. భార్యాభర్తల విశ్వాసాలు చెరి ఒక మార్గాన పయనిస్తే కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమయిపోతుంది. కాశ్యుడు ధర్మ బుద్ధి కలిగిన విద్యావేత్త.

క్షేత్ర బీజాలలో ఏది ప్రధానమన్న ప్రశ్న ఉదయించినప్పుడు అతడు క్షేత్ర ప్రాధాన్యతను అంగీకరించాడు. బిడ్డ ఎవరివల్ల పుట్టినా అతడు మాతృగోత్రా నికి వారసుడే అవుతాడు. అందునించి భర్త విశ్వాసాలను నయితం కాదనేందుకు వీలుకాదు.

"మహాపురుషా! నీ వన్నది యథార్థమే! పర పురుషునితో శయ్యపై సమార్థాన్ని పంచుకోవాలని ఏ స్త్రీ అయినా కోరుకోదు. కాని ఎవరివల్ల కలిగినా నా శరీరాన్ని చీల్చుకుని వచ్చే నా తనూభవుడు నా గోత్రానికి వారసుడే అవుతాడు కదా!


గొడ్రాలయిన యిల్లాలివల్లనే కదా కుటుంబ యజమానికి పున్నామనరకం ప్రాప్తమవుతుంది! అటువంటి స్థితిలో అతడు వంశాన్ని ఉద్ధరించుకునేందుకు తన అర్ధాంగిని మహోపకారియందు నియో గిస్తాడు. కుటుంబం ఉద్ధరించబడాలని కోరుకోవటంలో యజమాని తప్పిదమే మున్నది?" అని అడిగింది శాల్మలి.


అతడు ఆంధ్రుల ఆశాకిరణమయిన ఆపస్తంబుడే కావచ్చు. కాని విద్యాధికు డయిన భర్త ఆలోచనలన్నీ అసంగతాలే నని అనుకునేందుకు ఆమె మనసు అంగీక రించలేదు.

ముని చిరునవ్వు నవ్వాడు.

"శాల్మలీ! మనువు చెప్పినా, మరొకరు చెప్పినా క్షేత్రబీజాలలో దేని వ్యక్తిత్వం దానిది. దానిలో ఒకటి కొంత ప్రధా నమూ, మరొకటి అత్యంత ప్రధానమూ అని అనుకోవటం భ్రమ. ఈ విషయమై నేను రాజుతో ముచ్చటించదలిచాను. ఆంధ్రగణాలు గర్వించదగిన నిర్ణయ మేదో జరుగుతుంది. సమీప భవిష్యత్తులో విన్నంతువులయిన యిల్లాళ్ళకు ఇలా అవ మానాలపాలు అయే అవసరం కూడ తప్పు తుంది. బిడ్డలతల్లి కావటమో, గొడ్రాలు కావటమో ఆమె పసిపాపగా పుట్టినప్పుడే నిర్ణయమవుతుంది. బిడ్డల్ని కనలేక పోవటం ఆమె చేసినతప్పిదం కాదు కదా! అటువం టప్పుడు ఆమెకు శిక్ష విధించడం అన్యా యం కదా! అంతేకాక మరొక రహస్యం కూడ ఉన్నది. ఆమె సంతానవతి అయేం దుకు శారీరకంగా అర్హురాలే అయినా ఆమె భర్త అనర్హుడు కావచ్చు. అటువంటప్పుడు కూడ ఆమే అవమానించబడటం అన్యాయం. అమ్మా! ముక్కు మూసుకుని జపతపాలలో జీవితాన్ని ఖర్చు చేసుకునే మౌనిని నేను. స్త్రీ శరీరాన్ని తాకినందు వల్ల కలిగే ఆనందాన్ని నేనెన్నడూ కోరుకో లేదు. నిన్ను తల్లిగానో, చెల్లిగానో భావిస్తాను తప్ప మరొక ఆలోచన నాకు రాదు. ఇక ముందు ఆంధ్రగణం వారెవరూ నియోగి నులు కాకుండా తగిన కట్టుదిట్టాలు చేయిం చేందుకు ప్రయత్నిస్తాను. మీరిచ్చిన ఆతి థ్యానికి కృతజ్ఞతలు. ఇక వస్తాను" అని చెప్పేసి వెళ్ళిపోయేందుకు ఉద్యుక్తుడయి నాడు మౌని.

ఈ అర్ధ యామాన ఎక్కడకు పోతా వులే మునీ! ఆ శయ్యమీద రవంతసేపు మేను వాల్చు. నేను చేలాంచలం పరుచు కుని ఇక్కడే శయనిస్తాను. ఘనమయిన ఆంధ్ర మహాపురుషునకు వందితుడయిన మరొక ఆంధ్రుడిచ్చే ఆతిథ్యం అంత టితో పరిపూర్ణమవుతుంది!" అన్నది శాల్మలి ప్రార్థనాపూర్వకంగా.





అప్పటికే ఆపస్తంబుని మనసు అశాంతి నిలయమయింది. ఇంక ఒక్క క్షణమయినా అక్కడ ఉండరాదన్న నిర్ణయానికి వచ్చేశాడు.

"సంయమీంద్రులకు సమయ నియమాలతో పని యేమి? అడ్డుతొలగి దారియివ్వు" అన్నాడు ఆపస్తంబుడు. ఆమె పయ్యెద సవరించుకుని ప్రక్కకు తొలగి దారియిచ్చింది.

"నియోగినీ! శలవా మరి" అంటూ వెళ్ళిపోయినాడు ఆపస్తంబుడు. ప్రకృతి కాంతను గాఢాలింగనం చేసుకున్న అనంత తిమిర రాశి లోకి అంతర్ధానమవుతున్న ఆపస్తంబుని చూచి తృప్తిగా నవ్వుకుంది నియోగిని అయిన శాల్మలి.

మౌని అలా వెళ్ళిపోయినాడన్న వార్తను పరిచారకులవల్ల విని ఉరుకున పరుగున వచ్చాడు కాశీయుడు.

"శాల్మలీ! నేను అప్పుడే అనుకున్నాను అతడు విప్లవకారుడని, పరమ మూర్ఖుడని, నిన్ను అవమానం చేస్తాడని" అన్నాడు పళ్ళు నూరుతూ.

"ప్రియతమా! ఓ నా స్వామీ! అతడు నియోగిని అయిన నన్ను అవమానించలేదు. అఖిల ఆంధ్ర గణాల వనితలలోని స్త్రీత్వాన్ని గౌరవించినాడు. ఔత్తరాహులు, దక్షిణాదికి వలస వెళ్ళినవారు అయిన ఆంధ్రులందరూ గర్వించదగిన మహనీయుడాయన.

"అలా భుజంమీద వేసిన చేతిని చుబుకం మీదికి రానిస్తావెందుకు? ఈ రాత్రికి శయ్యపై నీతో సహవాసం చెయ్యలేను. క్షమించు" అంటూ అక్కడనించి తప్పుకుని వెళ్ళిపోయిందామె.

మనుధర్మ సారాన్ని అపుపోశనం పట్టిన పండితుడు పాతిన మేకులా అలాగే నిలబడిపోయినాడు. 'శాల్మలీ! నీ మనసు తెలియని ఆదేశాలను విధించినందుకు ఎంత శిక్ష వేసావు?' అనుకున్నాడు మనసులో.

* * *

అది నిండయిన రాజసభ. రాజ పురోహితుని లగాయితు భటుని వరకూ అందరూ వత్స మహీపాలుడయిన 'యౌగంధరి' రాజ దర్శనార్థమై ఎదురు తెన్నులు చూస్తూన్నారు.

ముందుగా స్వస్తివాచకులు. ఆ వెనుక రాజు సభాంగణంలో ప్రవేశించారు. నిండుగా పొదిగిన ముత్యాలహారంలో కొరవడిన కొలికి పూసను చేర్చినట్లు అయింది రాజురాగానే. అతడు సింహాసనం అధిష్టించాడు. సభాసదులంతా ఆశీనులయినారు.

రవంతసేపు అయ్యాక. మహాతేజస్వి అయిన ఆంధ్రమహర్షి సభాంగణంలో కాలు పెట్టాడు. రాజ పురోహితుడు తప్పించి రాజుతో సహా అందరూ లేచి నిలిచారు. ఉచితాసనం చూపించి గౌరవించారు.

"మహాపురుషా! మీరు వచ్చి మా సభాస్థలిని పవిత్రం చేశారు. మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసినందులకు శతధా కృతజ్ఞుడను." అన్నాడు యౌగంధరి రాజు వినయంగా.

"రాజన్! దక్షిణ భూములకు వలస వెళ్ళిన మన ఆంధ్రులందరికీ కుశలమే! నన్ను పిలిపించిన కారణమేమి?" అని అడిగాడు ఆపస్తంబుడు. రాజు రవంత మౌనం వహించగా రాజపురోహితుడు అందుకున్నాడు.

"ఆపస్తంబ మహర్షీ! ఆంధ్రులలో ఆర్యులున్నారు. అనార్యులున్నారు. రెండు సంప్రదాయాలు సమ్మిశ్రితమై నూతన శకోదయమౌతున్న సమయమిది. మీరు 'నియోగ' పద్ధతిపై వ్యతిరేక భావాలని ప్రచారం చేస్తున్నారని మాకు తెలియవచ్చింది. మనువుకన్నా, పరాశరునికన్నా, వాజసనేయ మునికన్నా, ఉద్దాలకునికన్నా గొప్పవారు ఆంధ్రదేశాలలో ఇంతవరకూ అవతరించలేదు కదా!

ప్రామాణికమయిన వారి పలుకులను మీరెందుకు కాదన్నారు? ఈ పని మరొకరు చేసివుంటే శిక్షాపాత్రులయి వుండేవారు. కాని మీరు మేధావులు, మహర్షులు. ఇలా ఎందుకు చేశారో శలవివ్వండి" అని వ్యంగ్య ధోరణిలో ప్రశ్నించాడు పురోహితుడు.

ఆపస్తంబుడు రవంతసేపు మౌనం పాటించి, నటజంగముని మనోఫలకం మీద ప్రత్యక్షం చేసుకుని స్మరించి, లేచి నిలిచాడు. తనవారయిన ఆంధ్రులందరినీ ఒక్కసారి కరవుదీర కన్నుల చూసుకున్నారు. ఆదర్శపురుషుడైన ఆపస్తంబుడు ఏమి చెప్తాడో వినాలని వారంతా ఎదురు చూస్తున్నారు శ్రద్ధాసక్తులతో.

తలపూవు క్రిందపడ్డా వినిపించేంత నిశ్శబ్దమయింది సభాస్థలి!

"ఆంధ్రగణ సంజాతులయిన సహోదరులారా: యమునాతీర వత్స, సాళ్వ, కరూశ దేశాలలో, ఆర్యులయిన బ్రహ్మ క్షత్రియులూ, అనార్యులయిన నాగ యక్ష, పుండ్ర పుళిందులూ కలిసి ఆంధ్ర గణంగా రూపొందినారు. ఆర్య అనార్య సంప్రదాయాలు సమ్మిశ్రితమయినాయి. అయినా ఆర్యగ్రంథాలే ప్రామాణికంగా నిలిచి ఉన్నాయి. మాకు పరాశర, వాజసనేయ, ఉద్దాలకులు నిర్దేశించిన పథం సర్వదా శిరోధార్యమే! కాని స్త్రీని విలాస వస్తువుగా బానిసగా భావించే ఆర్య సంప్రదాయాలు ఆంధ్రులయిన అనార్యులకు తలనొప్పి కలిగించినాయి. వాటిలో

'గనియో' వద్ధతి ప్రధానమయినది. "ఆడవారి ఆత్మ గౌరవాన్ని కించపరచే విధంగా ఉన్న ఈ 'నియోగ' సంప్రదాయాన్ని వైదికమతానుయాయులు అందరూ అంగీకరించాలన్న నియమం ఏమున్నది? దీన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. నేనేకాదు; ఆంధ్రులయిన ఆనార్యులెందరో తప్పని సరిఅయి తలవంచారేకాని ఈ పద్ధతిని హృదయపూర్వకంగా స్వీకరించలేదు.

అందునించి నియోగ పద్ధతిని రద్దు చేస్తూ ప్రభువులు ఆదేశాలను అనుగ్రహించాలి. నేను ఎవరినో అవమానించాలన్న దురుద్దేశంతో ఇలా అడగలేదు. చరిత్ర పుటల్లో ఉత్తరాది ఆంధ్రులు సంస్కారవంతులుగా గుర్తించబడేందుకే అడుగుతున్నాను" అన్నాడు ఆపస్తంబుడు.

ఆ మాటలు అంటున్నప్పుడు అతని ముఖం ఉజ్వలమయింది. జ్ఞానతేజస్సు వల్ల కాంతివంతమయింది. అనంత తిమిర రాసితో పోరాడుతున్న ఆ తేజస్సు వెనుక ఎంతో బాధ! ఎంతో అలసట!

స్వజాతి జనుల శ్రేయఃకామనతో పోరాటానికి నడుంకట్టిన మనసు ప్రతిఫలిస్తున్నాయి. సభలో హర్షధ్వానాలు చెలరేగినాయి.

రాజ పురోహితుని ముఖం నల్లగా అయింది. వైదిక సాంప్రదాయిక రీతులు మంటగలిసిపోతున్నాయని మథన పడసాగాడు.

"విస్తృతమైన శాస్త్రరీతులను సవరించటం రాజువల్ల అవుతుందా? ఏ ఆధారంతో వారా పని చెయ్యాలి?' అని గద్దించి అడిగాడు.

అతడు మథన చెందుతున్నదెందుకొరకో ఆపస్తంబునికి అర్థమయింది.

"ఆశలుఆశయాలు నెరవేర్చుకోవాలన్న తపనకోసం సూత్రాలను మార్చుకోవాలి. కాలం మారుతుంది. కోరికలు వ్యత్యస్తమవుతాయి.

వ్యక్తి ప్రయోజనాల కోసం సూత్రాలు మార్చరాదన్న నియమం సమర్థనీయమయినదే! కాని సమాజం కోసం దాని పురోగమనం కోసం ధర్మసూత్రాలను పునరుద్ధరించుకోవాలి" అన్నాడు ధీరమయిన స్వరాన.

"మను ధర్మ సూత్రాలను, పరాశర స్మృతిని, వాజసనేయ సంహితలను, ఉద్దాలక ప్రోక్తమయిన ఉపనిషత్తులనూ సంస్కరించగల ఆ మేధావి ఎవరని నేను అడుగుతున్నాను". అన్నాడు పురోహితుడు వెక్కిరింపుగా. అతని మనసు తగలబడి భస్మరాసి అయిపోయిన అడవిలా తయారయిపోయింది. కడుపు రగిలిపోతోంది.

ఆ ప్రశ్న విని సంయమి విశాల నేత్రాలను మరింత విప్పార్చి రాజువంక సునిశితమయిన దృష్టిని ప్రసారంచేసాడు.

"రాజన్! ఔత్తరాహ ఆంధ్ర గణాల శ్రేయస్సు కోసం అవసరమయితే ఆపని నేను చేస్తాను. ఉపనయనమాదిగా ఎంతో శ్రద్ధాసక్తులతో శ్రమించి సాధించుకున్న తపశ్శక్తినీ, విజ్ఞానాన్ని అందుకోసం ధారపోస్తాను. గృహ్య సూత్రాలను ఆవిష్కరిస్తాను!

వాటితో 'నియోగ' పద్ధతిని విరోధిస్తాను.

కాలమే తీర్పు యివ్వగలదు. ప్రజలు తమకు కావలసిన సంప్రదాయాన్ని ఎన్నుకుంటారు. మీకు ధర్మాన్ని అనుసరించి విచక్షణాశీలురయిన ఆంధ్ర గణాలు ఈ నియోగ పద్ధతిని విలుపుకుంటాయో—ఆంధ్రుడ నయిన నా సూత్రాలను అనుసరించి నియోగ పద్ధతికి నీళ్ళు



పోపూరి రమాదేవి, తిమ్మసముద్రం

వొదులుకుంటాయో భవిష్యత్కాలమే తేల్చగలదు!" అంటూ శలవు తీసుకుని చరచరా బయటకు వచ్చేశాడు.

ఆ మర్నాడే యమునా తీరాన పర్ణశాల వెలసింది. శిష్యగణాలు తామంతట తామే తరలివచ్చినాయి. శ్రౌత, గృహ్య, ధర్మసూత్రరచన పతాకావిష్కరణ జరిగిపోయింది.

అతిధులకు భార్యలను నియోగించే పద్ధతిని తన సూత్రరచనలో నిరోధించాడు ఆపస్తంబుడు. అతిధులకు ముసలి ఎద్దులను చంపి వండి పెట్టించే పద్ధతిని అవహేళన చేశాడు. నియమానుసారం భార్యభర్తలు మాత్రమే శయ్యపై సహచరించటమే నిజమయిన బ్రహ్మచర్యమని నిర్దేశించాడు. అతడు వ్రాస్తూ వుండగానే గృహ్య సూత్రాలను ప్రజలు స్వీకరించి ఆచరించటం ప్రారంభించారు.

యౌగంధరిరాజు, అతని రాజపురోహితుడు ప్రేక్షకులుగా చూస్తూ ఉండిపోయినారు. ప్రజాబలం ముందు రాజుల శక్తి సంపన్నత అయినా తలదింపుకోవలసిందేకదా!

అది సంధ్యా సమయం. ఆపస్తంబుదప్పటికి వృద్ధుడయినాడు. ఒక ముదుసలి ఒగ్గు కళ్ళలో ప్రాణాలు నింపుకుని అతన్ని చూడ వచ్చింది.

"ఓ మహాపురుషా! ఎంతచేసినావయ్యా! ఔత్తరాహులయిన ఆంధ్రుల జీవితాలను పునరుద్ధరించినావు. నన్ను నీ వింకా గుర్తించలేదా! ఆనాటి 'నియోగిని'ని నేనే అన్నాదా వృద్ధురాలు శాల్మలి !!"

ఆపస్తంబుని నేత్రాలు సజలమయినాయి.

"శాల్మలీ! ఈ ఆపస్తంబుడు సాధించిన అద్భుతాలు ఏవయినా ఉంటే వాటికి తొలినాటి ప్రేరణ నీవే!" అన్నాడు మనస్ఫూర్తిగా!

"ఆంధ్ర గణాల ఆశాజ్యోతీ! ఆనాడు నా భర్త ఒక స్త్రీగా నన్ను నీయందు నియోగించి విఫలుడయినాడు. ఒక గొడ్రాలుగా మిగిలిపోయి జీవితం మీద విరక్తిచెందాను. —ఈనాడు నీ శిష్యురాలుగా నన్ను నేనే నియోగించుకుంటున్నాను" అంటూ గురుదేవుల పాదాలమీద వాలిపోయింది. గురుదేవుల పాదాలు అశ్రువుల వల్ల అభిషిక్తమయినాయి!